RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి40 పేజీలు 04 శనివారం26 జూలై 2025

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్



మన సాక్షి గొంతుక డెస్క్ సినీ నటుడు కమలహాసన్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తమిళంలో ప్రమాణస్వీకారం చేసి తమ భాషపై కమల్ మక్కువ చాటుకున్నారు . ఆయనతో పాటు తమిళనాడు నుంచి మరో ఐదుగురితో డిప్యూటీ చైర్ పర్సన్ హరివంశ్ ప్రమాణస్వీకారం చేపించారు . ఒక భారతీయుడిగా తన విధిని నిర్వర్తిస్తానంటూ కమల్ కామెంట్ చేశారు

## 250 కుటుంబాలను దత్తత తీసుకున్నా



మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తాను కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబసభ్యులు కూడా భాగస్వాములు అవుతారని తెలిపారు

## యూపీఐ ఎప్పటికీ ఫ్రీగా ఉండకపోవచ్చు

మన సాక్షి గొంతుక డెస్క్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా దీని గురించి సూచనప్రాయంగా చెప్పారు. పూర్తిగా ఉచిత డిజిటల్ లావాదేవీల యుద్ధం త్వరలో ముగిసిపోవచ్చని ఆయన అన్నారు. యూపీఐ నిరంతరం కొత్త శిఖరాలను చేరుకుంటుందని ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. అయితే దానిని ఆర్థికంగా స్థిరంగా ఉంచడానికి ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన ఖర్చులను ఎవరో ఒకరు భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.



## హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ అరెస్ట్



మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిధుల గోల్ మాల్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న హెచ్?సీఏ సెక్రటరీ దేవరాజ్ అరెస్ట్ అయ్యాడు. పరారీలో ఉన్న దేవరాజ్?ను శుక్రవారం (జూలై 25) తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు సీఐడీ పోలీసులు. అనంతరం నిందితుడు దేవరాజ్?ను మల్కాజిగిరి కోర్టులో ప్రవేశపెట్టారు.



## బీసీని సీఎం చేయాలి

మన సాక్షి గొంతుక డెస్క్ మారెడ్డి బీసీ డిక్లరేషన్ హామిని కాంగ్రెస్ పార్టీ ఉల్లఘించి.. అసలు బీసీ వర్గాలకు కాకుండా ఇతర వర్గాలకు లాభం చేకూరేలా వ్యవహరిస్తోందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.లంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో హైకోర్టు ఆదేశాలను పాటించాలని డిమాండ్ చేసిన కిషన్ రెడ్డి.. రిజర్వేషన్ల నిజమైన బీసీలకు వర్తించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పట్ల నిజంగా ప్రేమ ఉంటే.. తన పదవికి రాజీనామా చేసి బీసీ వర్గానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమించాలంటూ ఆయన సూచించారు

## ప్రధానిగా నరేంద్ర మోదీ అరుదైన రికార్డ్..

మన సాక్షి గొంతుక డెస్క్ రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన ఘనత సాధించారు. చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. జూలై 25, 2025 నాటికి ఎక్కువ కాలం భారత ప్రధానిగా ( 4,078 రోజులు) పనిచేసిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. గతంలో 1964 నుంచి 1977 మధ్య నిరంతరాయంగా దేశాన్ని అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా దివంగత ఇందిరా గాంధీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన తొలి వ్యక్తిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిలవగా, ఆయన తర్వాత ప్రస్తుతం ప్రధాని మోదీ రెండో స్థానంలో నిలిచారు.



## ప్రాణాలు తీసిన 'జ్యూస్-డైట్'..



మన సాక్షి గొంతుక డెస్క్ అధిక బరువును తగ్గించుకునేందుకు అనారోగ్యకరమైన ఆహార నియమాలను పాటించి తమిళనాడులో 17 ఏళ్ల యువకుడు మృత్యువాతపడ్డాడు. కొలాచెల్ ప్రాంతానికి చెందిన శక్తీశ్వరన్ అనుమానాస్పదంగా మృతి చెందాడు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్న సమయంలో.. గత మూడు నెలలుగా అతడు పలు యూట్యూబ్ ఛానళ్లను అనుసరిస్తూ కఠినమైన ఆహార నియమాలను పాటించినట్లు తెలుసుకున్నారు. ఎలాంటి ఆహారం తీసుకోకుండా కేవలం నీరు, పళ్ల రసాలు మాత్రమే తాగుతున్నట్లు అతడి కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

## తప్పు సరిదిద్దుకుంటున్నా

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయలేకపోయామని, అది ముమ్మాటికీ తన తప్పిదమేనని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన భాగిదారి న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఒకసారి వెనక్కి



తిరిగి చూసినప్పుడు తాను ఓ తప్పు చేశానని అర్థమవుతోందని అన్నారు. ఓబీసీల హక్కులను రక్షించాల్సిన విధంగా రక్షించలేదని, అప్పట్లో ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయానని పేర్కొన్నారు. 'మీ (ఓబీసీ) చరిత్ర, సమస్యలను కొంచెం ముందుగానే తెలుసుకుని ఉన్నట్లయితే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడిని. అది కాంగ్రెస్ పార్టీ తప్పుకాదు, ముమ్మాటికీ నా తప్పే. ఇప్పుడు ఆ తప్పును సరిచేసుకునే ప్రయత్నం చేస్తున్నాం' అని రాహుల్ అన్నారు.

## ఎన్టీపీసీ .కి.అతి గోడ పక్కకు ఉన్న ఒక్కో గ్రామం ఖాజీపల్లి



మా భూములు ఇండ్లు కోల్పోయిన సరైన ఉపాధి కల్పిస్తలే ఎన్ టి పి సిమన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// 39 డివిజన్ గోదావరిఖకార్పొరేషన్ఉండటమే మా గ్రామ చేసుకున్న అతి పేద పాపం కావచ్చు, ఇక్కడ రోడ్స్ ఉండవు లైటింగ్ పోల్స్, తాగడానికి డ్రింకింగ్ వాటర్ సౌకర్యము డ్రైనేజ్ లైన్స్ సరిగలేవు. ఎంతో మంది అధికారుల దగ్గరికి వెళ్లి దరఖాస్తు చేసిన అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా మా ఊరికి మంచి రోజులు రాలేకపోతున్నాయి. చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి చెందుతుంది సౌకర్యాలు పొందుతున్నాయి.కానీ ఖాజీపల్లి మాత్రమే 10 సంవత్సరాల కింద ఎలా ఉందో ఎప్పుడూ అలానే ఉంది.ఇంకా ఇది ఫ్ సి ఐ క్రాస్ రోడ్డు నుండి గౌతమ్ నగర్ మెయిన్ రోడ్ మధ్యనే. హెచ్ పి.పెట్రోల్స్ పంపు పక్కన గత కొన్ని సంవత్సరముల నుండి మాకు ఈ బాధలు ఈలైన్ల్ లోవాలు పిల్లలు స్కూల్ కి పెద్దవాలు కూలి.పనులకు వెళ్ళలేనీ అతి భయంకరమైన పరిస్థితి మీరే చూడండి రోడ్ మీద ఉన్నా మెయిన్ డ్రైన్లు రెండు వైపుల మట్టితో అదనపు మెటీరియల్ తో ఫుల్ ఫిల్ చేసి బ్లాక్ చేసారు ఎలా భారీ వర్షము కురిస్తే ఇదే విధంగా చాలా ఇబ్బందిగా ఉంటుంది రామగుండం ఎమ్మెల్యేను మాత్రమే సరైన నిర్ణయం తీసుకొని మాకు న్యాయం కాశి పల్లె ప్రజలు కోరుకుంటూ



## స్వచ్ఛందంగా పారిశుద్య పనులు నిర్వహించిన యువకులు

మన //సాక్షి//గొంతుక// గోదావరిఖని// రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 44 డివిజన్ లో పారిశుద్ధ్య పనులను పోయిల సతీష్ ఆధ్వర్యంలో స్థానిక యువకులు స్వచ్ఛందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోయిల సతీష్ మాట్లాడుతూ 44 వ డివిజన్ లో చిన్న చిన్న చెట్ల పొదల వల్ల పాములు తేళ్లు మరియు విష కీటకాలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు ఈ విషయంపై కార్పొరేషన్ సిబ్బందికి తెలియజేసిన వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం తో స్థానికులతో కలిసి అక్కడ ఉన్న చెట్ల పొదలను తీయించడం జరిగింది. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయని అంతేకాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక లో మెయిన్ రోడ్డు,మెయిన్ చౌరస్తాలలో కాకుండా ఇలాంటి చిన్న చిన్న గల్లిలో కూడా పారిశుద్ధ పనులు ప్రతిరోజు నిర్వహించాలని పోయిల సతీష్ మున్సిపాలిటీ అధికారులకు గల్లీలకు పనిచేయాలని.డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ సంతోష్, దాస్, రమేష్, సురేష్, నోముల లక్ష్మి, దేవమ్మ శారద మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు



## శ్రీ విఠలేశ్వర ఆలయంలో లక్ష్మీదేవికి మహిళల పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ సమీపాన గల శ్రీ విఠలేశ్వర ఆలయంలో గల లక్ష్మీదేవికి శ్రావణమాసం సందర్భంగా మొదటి రోజు శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు లక్ష్మీదేవి స్తోత్రాలు పటించారు. మహిళలందరూ ఒకరికొకరు పసుపు బొట్టును ఇచ్చి పుచ్చుకున్నారు.

## శ్రీ బ్రహ్మసూత్రమరకతశివాలయం లో భక్తుల శ్రావణ మాస పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో 11వ శతాబ్దపు శ్రీరాముడు ప్రతిష్టించిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాసం సందర్భంగా మొదటి రోజు శుక్రవారం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ప్రమోద్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాలభైరవుడి వద్ద గల కోరిన కోరికలు తీర్చే రాయి వద్ద భక్తులు బారులు తీరారు. ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి: కెఎల్ఆర్

బోనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి.కిచ్చెన్నతో భేటీ అయిన కుర్మల్ గూడ వాసులు మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కాలనీల సమస్యలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ కుర్మల్ గూడ జన్నురం కాలనీ వాసులు... సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోద్రమోని మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను కలిశారు.తుక్కుగూడ కార్యాలయంలో పార్క్, మంచినీటి కొరత, స్మశానవాటిక సమస్యలపై కిచ్చెన్నకు వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి... సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దాలని కోరారు.బోనాల సందర్భంగా విద్యుత్, వాటర్, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని కేఎల్ఆర్ సూచించారు. అమ్మవారి బోనాలకు రావాలని కిచ్చెన్నగారిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## కల్వర్ట్ మరమ్మతులతో తిరిగి రాకపోకలు ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: చెన్నూర్, జులై 25. కోటపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామ రహదారి పునరుద్ధరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్ట్ పూర్తిగా దెబ్బతిని, గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. పరిస్థితిని గమనించిన రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సమన్వయంతో తక్షణమే రోడ్డుపై మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్ నేతృత్వంలో గ్రామస్థుల సహకారంతో పూర్తిగా దెబ్బతిన్న కల్వర్ట్‌కు మరమ్మతులు చేశారు. దీంతో నక్కలపల్లి మార్గంలో తిరిగి రాకపోకలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తోట అశోక్, శ్రావణ్ రెడ్డి లు పోలీసు అధికారులను హృదయపూర్వకంగా అభినందించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో చేసిన ఈ పునరుద్ధరణ స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

## ఆత్మకూరు లో నూతన తిరుమల ల్యాబ్ ప్రారంభం



జులై 25 మనసాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తిరుమల ల్యాబ్ ని మండలం లోని ప్రముఖులు హాజరై ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తిరుమల ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, తిరుమల ల్యాబ్ ఇంచార్జ్ తిరుమల్,మధు కి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ ,బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్, నాయకులు హనుమంత్, సిద్ధులు, ఉప్పలయ్య , వెంకటేశ్వర్లు, అనిల్ ,గ్రామీణ వైద్యులు రాజ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

# మోహిని కుంట గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు**

పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం రేషన్ కార్డుబి 10 సంవత్సరాల కల నెరవేర్చిన%శీ% రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించే బాధ్యత మీదేఈరోజు ముస్తాబాద్ మండలంలోని మోహినికుంట గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.బిఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూబిగత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారుబిరేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారుబిఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారుబిమహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారుబి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారుబిఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు అనిత మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్ మోహినీకుంట గ్రామ శాఖ అధ్యక్షులు బండి లక్ష్మీపతి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు మోహినికుంట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు















## పోలీస్ మునిసిపల్ అధికారులకు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, జూలై 25. శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ జాతర నిర్వహించడంలో ఆలయ కమిటీకి ఎల్లవేళలా సహకరించిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఆర్కేపి ఎస్సై రాజశేఖర్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజులను గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జక్కుల సమ్మయ్య, టి.ఎం సత్యనారాయణ, పారుపల్లి తిరుపతి, భీమ సుధాకర్, మొగిలి కనకయ్య, కందునూరి రాజయ్య, వేణంక కుమార్, రాగం తిరుపతి, పల్లె ఓదెలు,పోరెడ్డి మొండి, నల్లగొని కుమార్ గౌడ్, జక్కుల శంకర్, ప్రధాన అర్చకులు రమణాచారి, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష

మన// సాక్షి/ గొంతుక//గోదావరిఖని//అ రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ మేడం గారి ఆదేశాల మేరకు వర్ష బావ పరిస్థితి దృష్ట్యా ప్రధాన నాళాల పూడిక. తీసి భాగంగా 38వ డివిజన్ మల్లికార్జున్ నగర్ లో ప్రధాన నాలాలో పూడిక తీయడం జరిగింది ప్రధాననాలలో పూడిక విపరీతంగా ఉండడంవల్ల పరిసర ప్రాంత ప్రజలకు ఇండ్లలోకి భారీ వర్షాల వలన నీరు చేరకుండా పూడికను తొలగించి ప్రధాన కాలువను శుభ్రపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎన్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ ప్రధాన కాల్వకు ఇరువైపులా ఉన్న గృహాల ప్రజలు చెత్తను కాలువలో వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే నగరపాలక సంస్థ వాహనాల్లో వేయాలని మరియు కాళీ ప్రదేశాల్లో నాలలో వేస్తే భారీ జరిమానా విధించడం జరుగుతుందని సీజనల్ వ్యాధులు ప్రజలు జాగ్రత్త వహిస్తూ దోమలు వృద్ధి చెందే నిల్వ నీటిని తొలగిస్తూ ప్రతి ఒక్క పౌరుడు తమ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాల శుభ్రత ఆరోగ్య భద్రత అది ప్రతి పౌరుని బాధ్యత అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ మధుతో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు మధు శ్రీకాంత్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం సహాయ పర్యవేక్షకుడు మహమ్మద్ ఈసుబ్ తోపాటు డివిజన్ సిఓ మరియు ఆర్పి ప్రజలు పాల్గొన్నారు

# పెద్దపెల్లి.జిల్లా.కలెక్టర్ శ్రీ కోయ హర్ష ప్రత్యేక విజ్ఞప్తి చేసిన ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కడారి సునీల్



మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని// గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను 4 లుగురిని తొలగించడాన్ని ఏ ఐ టి యు సి తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే తొలగించిన కార్మికుల్ని నలుగురిని విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ తొలగించడం వల్ల ఆ కార్మికులు వారి కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్డర్ పాస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు టెండర్ ముగిసిందనే సాకుతో కార్మికుల్ని తీసుకోవట్లేదని కాంట్రాక్టర్ ఉన్నా లేకున్నా టెండర్ వచ్చిన రాకున్నా కార్మికుల్ని తీసివేసే హక్కు ఎవరికీ లేదని ఉద్యోగ భద్రత కార్మికుల హక్కుని దాని కాపాడుకోవడానికి కార్మికులను ఐక్యం చేసి తొలగించిన కార్మికుల్ని విదులో తీసుకోకపోతే తీవ్ర ఆందోళనలు ఉధృతం చేయాల్సి వస్తుందని కడారి సునీల్ తెలియజేశారు. కనీస వేతనాలు ఉద్యోగ భద్రత చట్టబద్ధ హక్కులకై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



# తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

జులై 25 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాఅనంతరం ల్యాబ్ ఇంచార్జి అవిశెట్టి మధుకు శుభాకాంక్షలు తెలిపారు, వారితోపాటు టి జె యు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు ,టిజెయు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, టి జె యు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమలత, టి జె యు మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,తదితరులు పాల్గొన్నారు

# గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్ కి తరలింపు.



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు 109 గ్రాముల గంజాయి,రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం.అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవు.వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి.ఈ సందర్భంగా సి.ఐ మొగిలి మాట్లాడుతూ...ముస్తాబద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్ %ం/శీ% రమేశ్,%ఖస్త్రవ%.19 సుర ప్రదీప్ %ం/శీ% నర్సయ్య 18 %ఎతీం%, వడ్డెర %తీ/శీ% గూడెం గ్రామం అను ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారు.గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109గ్రాముల గంజాయి ఉండగా అట్టి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.




# బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం: ఎల్ఐసి డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి బీమా సంరక్షణ అనేది ప్రతి ఒక్క కుటుంబానికి అవసరం అని భారతీయ జీవిత బీమా సంస్థ డివిజినల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శంకర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ఈనెల 07/07/2025 తేదీన ఏడు పాలసీలు ఒకటే రోజు చేసి డివిజనల్ అధికారులచే శభాష్ అనిపించుకున్నాడు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్ సుధాకర్ గౌడ్ ను పై అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ గౌడ్ లాంటి ఏజెంట్ ను ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరెన్నో కుటుంబాలకు భీమా రక్షణను అందిస్తూ ఆర్థికంగా స్థిరపడేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసి ఏజెంట్లను కోరారు. ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలు బీమా తీసుకునేలా వారికి తెలియజెప్పి ఏజెంట్లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరాములు, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాదరావు, మేనేజర్ సేల్స్ ఏవీఎస్ సుధాకర్, వికారాబాద్ బ్రాంచ్ అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలి.... సిపిఎం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో జరిగిన గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను మరీదు కోటమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని రైతులు సహృదయంతో ఆలోచించి వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు కొంతమేర పెంచాలని,సిపిఎం పోరాట ఫలితంగా తెచ్చుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని దాన్ని అడ్డుకోవాలంటే వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష కార్యదర్శులుగా మరీదు కోటమ్మ,బండి నాగేంద్రలను, సభ్యులుగా బండి విజయనిర్మల, సుగుణ,నాగరత్నం,పద్మ,సైదమ్మ, రేణుక,బండి నాగేశ్వరరావులను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల కమిటీ సభ్యులు కొమ్మినేని సీతారాములు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ల్లో వికలాంగులకు ప్రతి నిధ్యం కల్పించాలి...



ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 25 (మన సాక్షి గొంతుక ): వికలాంగులకు రాబోయే స్థానిక సంస్థ ల్లో ఛాతిస్గ్ డ్ రాజస్థాన్ తమిళనాడు రాష్ట్ర ల్లో మాదిరిగా ప్రతి నిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎమ్మార్వో ను స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ వినతి పత్రంలో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేసింది స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు వికలాంగుల పెన్షన్లుకోటా ప్రకారంపూర్తి స్థాయి లో అందుతాయని ప్రత్యక్షంగా వికలాంగులు పాలనా వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక స్థల ఎన్నికల నిర్వహణ కు సన్నద్ధం అవుతున్న సందర్భంలో తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిధ్య సాధనం కమిటీ ఎమ్మార్వో ను కోరింది. కార్యక్రమంలో స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ జిల్లా కన్వీనర్ మద్దిలేటి ఎన్ పి ఆర్ డి ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ రాంలీ ఖిల్లా ఘన్పూర్ మండల అధ్యక్షుడు ఎం ఆర్ కే రాజు శాంతమ్మ శాంతి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ రామకృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



గుర్రంపోడ్ మండల స్టీరింగ్ కమిటీ.... మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (%ఖుూాజ%) ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాలలో మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గుర్రంపోడ్ మండల తాసిల్దార్ పి. శ్రీనివాస్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యుటీఫ్ మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (%ఖుూాజ%) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం లో భాగంగా ఈ రోజు మండల తహసీల్దార్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పించామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు.ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ,నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహారించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ మండల %ఖుూాజ% స్టీరింగ్ కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు విజయ నిర్మల, ఏ. యాదగిరి, ఎం. సురేష్, సృజన, వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
శనివారం26
జూలై 2025

# స్కాలర్ షిప్ ఫీజు రియంబర్ మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 25 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చెల్లించాల్సిన 8,000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని నాగోల్ లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి కృష్ణ చింతకింది కుమారస్వామి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తి అయినది కనీసం విద్యా వ్యవస్థకు సంబంధించిన 20 రూపాయలు కూడా చెల్లించకపోవడం విచారకరమని, విద్యార్థుల ఫీజు బకాయిలు ఉండటం వల్ల కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దాంతో పై చదువులకు వెళ్లడం కష్టతరంగా మారిందని, అలాగే ఉద్యోగాలు చేయాల్సిన వారు కూడా ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారని గత ప్రభుత్వం బకాయిలు తీర్చలేక అనేక ఇబ్బందులకు గురిచేసిందని కనీసం ఈ ప్రభుత్వమైనా నిధులు విడుదల చేస్తారు అనుకుంటే ఆశలు అడియాశలు అయ్యాయని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కేంద్రాల్లో గురుకుల కళాశాలలు పాఠశాలలు నూతనంగా మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో పాఠశాలలో సీటు దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కళాశాలకు గురుకుల కళాశాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్రవ్యాప్తంగా అనేక బాలికల పాఠశాలలో కళాశాలలో మరుగుదొడ్డి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారని వారికి రక్షిత మంచినీరుతో పాటు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ గత పది సంవత్సరాలుగా కనీసం సున్నాలు కూడా వేయలేని దౌర్భాగ్యం ప్రభుత్వం గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిందని తక్షణమే ఈ ప్రభుత్వము జోక్యం చేసుకొని గురుకుల కళాశాలలో పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## జెల్ పల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వినోద్ కుమార్

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్లపల్లి మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నియామకం...మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోగల తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతులా మీదుగా జల్పల్లి మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ ని నియమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీపీసీసి కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సమన్వయకర్త, స్వర్ణగంటి సుభాష్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాంగిర్ భాయ్ , ఐఎన్టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్,జనరల్ సెక్రెటరీ భాను ప్రసాద్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజుగారు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోల్లపల్లి కుమారస్వామి,వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్,12 వార్డు సీనియర్ నాయకుడు పందెం కొండలు యాదవ్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మాధవ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలల దోపిడీపై మండల ఎంఈఓ కు ఆర్టిఏ పంపిన గురుదత్తు



మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మందా అశోక్బోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మరీదు గురుదత్తు బోనకల్ మండలంలోని ప్రవేట్ పాఠాశాలలో జరిగే ఫీజు దోపిడీ గురించి యం ఇ ఓ దామాలదామల పుల్లారావుకి ఆర్ టీ ఏ ద్వారా కొన్ని ప్రశ్నలు సంధించారు. 12 (1) (సి) 2005 ఆర్ టీ ఏ యాక్ట్ ప్రకారం 25శాతం సీట్లను పేద తరగతి విద్యార్థిని విద్యార్థులకి ఇవ్వాలి అని ప్రశ్నించారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్కూల్ యాజమాన్యాలు పాఠ్య పుస్తకాలు మరియు టెక్ట్ బుక్స్ అమ్మకూడదు. స్కూల్స్ బస్సులు వాటి ఫిట్నెస్ ని తనిఖీ, ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక యంత్రం) బిల్డింగ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించారా? బిల్డింగ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించారా అని అడిగారు. స్కూల్ కి సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలకి అయిన సరే పిల్లలు దగ్గర క్యాపిటేటివ్ అమౌంట్ ని వసూలు చేయకూడదు మీరు పిల్లలు నుండి ఏమైనా వసూలు చేస్తున్నార అని ప్రశ్నించారు.

## బిజెపి సీనియర్ నాయకులు.. కాంగ్రెస్ పార్టీలో చేరిక



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం లో తీగలకుంట తండాకు చెందిన కొర్ర. రవి నాయక్, మాజీ సర్పంచ్. మాజీ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ పార్టీలో చేరారు.. రవి నాయక్ మాట్లాడుతూ... నేను ఒక్కడినే కాదు.. అతి త్వరలోనే నాతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నాం అని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు. హై స్కూల్ చైర్మన్, గాజులపల్లి నరసింహ. వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి మున్సిపల్ లో చెన్నం పాండు సీఎం రిలీఫ్ ఫండ్ మహేశ్వరం కాంసెన్సీ ఇన్చార్జ్ కించన్న లక్ష్మారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసి మాజీ సభ్యులైనటువంటి దేప భాస్కర్ రెడ్డి .అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసూన రవికుమార్ మరి సీనియర్ నాయకులు పరమేష్ శాంతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# మహేశ్వరం గడ్డపై కాషాయం జండా ఎగరవేస్తాం






మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ పర్యటన లో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు... ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెలస్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం - ఎన్.రామచందర్ రావుతెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో లిఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అంశాలకు సంబంధిత అధికారులతో సమావేశమైన- అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్

మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం అంతర్గా మండలం మండల కేంద్రంలోని అంతర్గాం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధిత




అంశాలపై అంతర్గాం తాసిల్దా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, తూమూ రవీందర్ పటేల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి ట్రాక్టర్ ఇసుక 1000 రూపాయలు, మేస్త్రీలు, సెంట్రింగ్ వ్యక్తులకు ప్రతి చదరపు అడుగుకు తీసుకోవాల్సిన రుసుము ఇటుక బట్టీలు ప్రతి ఇటుకకు 5.250 మాత్రమే వసూలు చేయాలని అలాగే పంచాయతీ సెక్రెటరీలు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధిత గుర్తింపు కార్డులను ఇవ్వాలని అలాగే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ రవాణా కాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై చర్చించడం జరిగిందని అంతర్గాం తహసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల జిల్లా సంఘం అధ్యక్షులు తుమ్ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్ పటేల్ ,డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి మండల ప్రజాపరిషత్ అధికారి బైరి వేణుమాధవ్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, ఇంద్రమ్మ ఇండ్ల హౌసింగ్ ఏఈ సంజయ్ చారి ,వివిధ శాఖల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్ రామచందర్ రావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావుకి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

జులై 25 మనసాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో మాణిక్య నిలయ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలోఆర్ వెంకట నాగ సంతోష్ సెల్స్ ఆఫీసర్ గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో మొక్కలు నాటారు,ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ అన్ని ఏజెన్సీ ఆవరణ లలో మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు, అలాగే వంట గ్యాస్ భద్రతా నియామాలపై సూచనలు ఇచ్చారు,ప్రతి ఏజెన్సీ లలో భద్రతా నియమాలు ప్రచారం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ప్రతికంఠం దుష్యంత్ రాజు పూర్ణ చందర్ రాజు, మేనేజర్ మురళీ, దివ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి వివేక్ వెంకటస్వామి పిఏ రమణారావును వెంటనే అరెస్టు చేయాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 25.చెన్నూర్ నియోజకవర్గంలో దళిత నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్న అగ్రకులానికి చెందిన దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి పిఏ రమణా రావుపై వెంటనే కేసు నమోదు చెయ్యాలని డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు.దళిత సంఘాలను ఎర వేసి మంత్రి పదవి సంపాదించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి దళితులపై అగ్రకులాల వారితో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయించడం యావత్ దళిత సమాజానికే సిగ్గుచేటు అని అన్నారు.క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి రాజశేఖర్ ని కలిసి రమణా రావు పైన ఫిర్యాదు ఇచ్చి తనపైన కేసు నమోదు చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గతంలో పేపర్ కటింగ్స్ ఫార్వర్డ్ చేసినందుకు బీఆర్ఎస్ కార్యకర్తల పైన కేసులు నమోదు చేసిన పోలీస్ శాఖ వారు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూస్తామని ఒకవేల మంత్రి అధికారానికి తలొగ్గి తగు న్యాయం చెయ్యక పోతే రామగుండం సిపికి కంప్లైంట్ ఇచ్చి పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.దళితుల పై జరిగుతున్న దాడులను ఆపాల్సిన స్థానంలో మంత్రి వివేక్ వెంకటస్వామి అగ్రకులాలకు కొమ్ము కాస్తూ తన పిఏలతో దళితులపై కక్షపూరితంగా అసత్యపు ప్రచారాలు చేయించడం బాధాకరమని, ఇలాంటి సంఘటనలు మరల జరిగితే తగిన బుద్ధి చెబుతాము అన్నారు. మంత్రి వివేక్ వెంకట స్వామికి చేతనైతే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సొంత మేనిఫెస్టో అమలు అయ్యేటట్టు చూడాలన్నారు. మీడియా చేతిలో ఉందని దళితులపై అసత్యపు ప్రచారాలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామిడి కుమార్, గద్దం రాజు, ఆర్నే సతీష్, మాజీ కౌన్సిలర్ ఓదేలు, యువ నాయకులు కరుణాకర్, అరుణ్ రిషి,దేవి సాయి, నస్పురి శివ, మణికుమార్, చంద్ర కిరణ్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కిట్ల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని కొత్తపెల్లి గ్రామంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎండీ హబీబుద్దీన్ శుక్రవారం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. కేసీఆర్ ముందు చూపుతో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. మాయ మాటలతో ఆరు హామీలు 420 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం కేసీఆర్ ని దూషిస్తూ కాలయాపన చేస్తున్నారు. ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజల నోట్లో మట్టి కొట్టిన సందర్భంలో రాబోయే రోజుల్లో కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎండి హబీబుద్దిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలే రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా కావలి సురేష్ ఎన్నిక

### సహాయకార్యదర్శులుగా జంగిలి ప్రవీణ్,శివరాల సూర్యం






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నంభారత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) మండల నూతన కార్యదర్శిగా కావలి సురేష్ ని ఆ పార్టీ మండల మహా సభలో ఎన్నుకున్నారు. శు క్రవారం ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఎన్ ఆర్ గార్డెన్ లో సిపిఐ పార్టీ 11వ మండల మహాసభలు నిర్వహించారు. ఈ మేరకు జరిగిన నూతన మండల కమిటీ ఎన్నికలో మండల కార్యదర్శిగా కావలి సురేష్ ని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతు తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉన్నదని అన్నారు. కమ్యూనిస్ట్ లు నిరంతరం పేద ప్రజలకోసం అహర్నిశలు పోరాడతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం కమ్యూనిస్ట్ లు చేసిన పోరాటం మర్వలేనిది అని అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో భూ పోరాటాలు చేసి నిరుపేదలకు భూములను, ఇంటి పట్టాలను పంచిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీ పోరాటం మరువలేనిది అని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తు ఉన్న ప్రజల కోసం పోరాటంలో రాజి లేదని అన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టులే అని అన్నారు. పేదరిక నిర్మూలనకు, పేద వారికి భూమి, ఇంటి స్థలం కోసం సిపిఐ పార్టీ తరపున శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కావలి నర్సింహా,ఏఐటీయూసీ నాయకులు ఒరిగంటి యాదయ్య, సిపిఐ నాయకులు నిలమ్మ, శివరాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వానకాలంలోనూ కరెంట్ సమస్య రానివ్వం

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో..



వర్షాకాలంలోనూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్ ను కలిసి కరెంట్ మరియు ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను వివరించారు.వెంటనే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి... ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న.నియోజకవర్గంలో ఎక్కడా రైతులు, గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ... ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ. వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రుపాలెం ఎస్సై ఎం రమేష్ కుమార్ అన్నారు.వర్షాలకు అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు.ముఖ్యంగా రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాలను పట్టుకోవద్దని,పిల్లలను బయటికి పంపించవద్దని ప్రజలు ఈ రెండు రోజులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ఎం రమేష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## బీజేపీలో చేరిన పలువురు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: వేమనపల్లి, జూలై 25. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ సమక్షంలో ముల్కలపేట గ్రామానికి చెందిన ఒడిలా మొగిలి,కొత్తూరి పురుషోత్తం బీజేపీ పార్టీలో చేరారు.వీరికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట కృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నౌనూరి రమేష్ గౌడ్, బిజేవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జుమ్మిడే వెంకటేష్, బీజేపీ నాయకులు సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, కుబిడే అంజన్న, గొండే రాజన్న, కొత్తూరి పోచయ్య మడే రాహుల్, మడే సమ్మయ్య, ఎల్కరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేల రూపాయలు నిర్ణయించాలని, మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలని అన్నారు. కార్మికులు వివిధ కారణాల రీత్యా మరణిస్తే దహన ఖర్చులకు 30 వేల రూపాయలు కేటాయించాలని, ఎక్స్ గ్రేషియా 5లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశం కల్పించాలని, ప్రతి కార్మికునికి వారాంతపు సెలవులతోపాటు పండుగల సందర్భంగా సెలవులు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పెరుగుతున్న పట్టణ విస్తరణకనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లాలో ఉన్న మున్సిపల్ కార్మికులు అందరూ చలో హైదరాబాద్ సిడిఎంఏ కు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.



# వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో భజన బృందం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 25 హైదరాబాద్ కళాభారతి నిర్వహించినది ప్రపంచ రికార్డు కొరకు ఆధ్యాత్మిక భజన ప్రదర్శన మండలం చిల్పూర్ గ్రామం మల్కాపూర్ శ్రీ భక్తాంజనేయ భజన మండలి సభ్యులు కరీంనగర్ జిల్లా కళాభారతిలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వారి పరివేక్షణలో ప్రపంచ రికార్డు కొరకు భజన ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమం ప్రవీణ్ సల్వ జి మ్యూజికల్ గ్రూప్ సల్వాజి ఈవెంట్స్ మరియు కళ రవళి ప్రదర్శన కల్చరల్ అసోసియేషన్ డాక్టర్ విష్ణు దాస్ గోపాలరావు ఆధ్వర్యంలో 10 గంటల నిర్వ రామ ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణలో వివిధ జిల్లాల కలబృందాలు సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ భజన మండలి జిల్లా జనగం మండలం చిల్పూర్ గ్రామం మల్కాపూర్ వారు పాల్గొనడం జరిగింది భజన మండలి అధ్యక్షుడు గూటం సంపత్ రెడ్డి ఉపాధ్యక్షుడు భోగి వెంకట మల్లయ్య సభ్యులు ఎల్లయ్య పోలే పల్లె వెంకట్ రెడ్డి తోకల సంపత్ రెడ్డి దామర కొమురయ్య పెనుకుల రాజయ్య వేదక సత్యనారాయణ కొండాపూర్ కొమురయ్య పిలి మోహన్ రెడ్డి భోగి దర్శనంముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 25 హైదరాబాద్ కొకొండ లో నడికుడ మండలంలో శుక్రవారం రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఇందులో గ్రామ కమిటీ అధ్యక్షులు మేకల చిరంజీవి సమన్వయ కమిటీ సభ్యుడు పేర్వాల భాస్కరరావు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మల సదానందం చుక్క కుమార్ మేకల రవి ముక్కెర సురేష్ మేకల కుమారస్వామి మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణం,వివిధ మండలంలో పలువురికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి చేతుల మీదుగా అందజేశారు.మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 47 మంది లబ్దిదారులకు 17లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని,రాష్ట్రంలో వైద్యం,విద్యకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపీట వేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు.గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో మల్లు భట్టి విక్రమార్క ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు.ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సూచించారు.అలినాగారం,అంబర్పేట, చిలుకూరు,దెందుకూరు, దేశినేనిపాలెం,దిడుగుపాడు, ఖాజీపురం,కంభంపాడు,మధిర, మడుపల్లి,మహాదేవపురం, మల్లవరం,మాటూరు, నిదానపురం,రొంపిమల్ల, సిద్ధినేనిగూడెం,సిరిపురం, వంగవీడు,రాయపట్నం గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,మువ్వ వెంకయ్య బాబు,నిడమనూరి వంశీకృష్ణ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,బొల్లెద్దు రాజేంద్ర,మాగం ప్రసాద్, మైలవరపు చక్రి,రామారావు, సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు, ఎక్కిటాల కృష్ణారావు,బొల్లె పోగు సత్యానందం,ఆళ్ల కృష్ణ,గౌసుద్దీన్, దూదేకుల జానీ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మందమర్రి ఎల్లందు క్లబ్ లో 23 వ త్రైపాక్షిక సమీక్షా సమావేశం.

## సమావేశంలో పాల్గొన్న డీజీఎంఎస్ అధికారులు, డైరెక్టర్లు,సింగరేణి రక్షణ అధికారులు,కార్మిక సంఘాల నాయకులు




మన సాక్షి గొంతుగా ప్రతినిధి: మందమర్రి, జులై 25.ప్రతి ఉద్యోగి భూగర్భ గనులు, డిపార్ట్మెంట్లలో రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి సాధించాలని హైదరాబాద్ రీజియన్%-%02, సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మెన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్.నాగేశ్వరరావు సూచించారు. మందమర్రి ఏరియా లో ని ఏల్లందు క్లబ్ లో 23 వ ఏరియ లెవెల్ (మందమర్రి అండ్ బెల్లంపల్లి) త్రైపాక్షిక సేఫ్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగులు, అధికారుల ఆత్మకు శాంతి చేకూరాల ని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులకు రక్షణపై పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఎన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగికి రక్షణ సూత్రాలు తెలియాలని, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణతో



పనిచేయించాలని సూచించారు. మందమర్రి ఏరియాలో ప్రమాదాలు జీరో పర్సంటేజ్ సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉపరితల, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిష్ణాతులైన ఉద్యోగులకు సునిశితమైన ప్రదేశాల్లో పనికి నియమించాలని సూచించారు. అనంతరం సింగరేణి డైరెక్టర్(పీ.పీ) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సింగరేణిలో రక్షణ చర్యల పై యాజమాన్యం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు,అధికారులు కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తిని సాధించడం జరుగుతుందని తెలిపారు .అనంతరం జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఉద్యోగులు,అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రక్షణ పై సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను ప్రతి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలియ జేయడం జరుగుతుందన్నారు. యూనియన్ల నాయకులు మాట్లాడుతూ... గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై డీజీఎంఎస్ అధికారులకు వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా అధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. కార్మిక సంఘాల నాయకుల సూచనలపై అధికారులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డి ఎం ఎస్ (ఎలక్ట్రికల్) ఎస్ సి జెడ్ రాజ్ కుమార్, డివై . డి ఎం ఎస్ (ఎలక్ట్రికల్) ఎస్ సి జెడ్ రాజీవ్ ఓం ప్రకాశ్ వర్మ, డివై. డి ఎంఎస్ (మెకానికల్) ఎస్సీ జడ్, దిలీప్ కుమార్, డివై. డి ఎం ఎస్ ( మైనింగ్ ) హైదరాబాద్ రీజియన్ నంబర్.2 ఎస్ సి జెడ్ ప్రేమ్ కుమార్, డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్), ఎస్ సి జెడ్ కోమల్ చౌదరి,డివై .డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్) ఎస్ సి జెడ్ అనికేత్ సింగ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జి. ఎం రఘు కుమార్, జి.ఎం రెస్క్యూ శ్రీనివాస రెడ్డి, ఎస్.ఓ.టు.జి.ఎం విజయప్రసాద్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్, రాంబాబు, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధికారులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, మందమర్రి, బెల్లంపల్లి ఏరియా ల యూనియన్ నాయకులు, గనుల మేనేజర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలో ఈ ఇల్లు అర్హత ఉందా లేదా...?

# అధికారులకు కనపడటం లేదా..?



మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక బోనకల్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు మాట్లాడుతూ బోనకల్ మండల కేంద్రంలోని ఇలాంటి ఇల్లు చాలా ఉన్నాయి.ఈ బంగ్లా ఇరుగు రాము అనే అతను ఇది చాలా బాగున్నది ఇలాంటి వాళ్లను ఈ మండలంలోని అధికారులు చూడాల్సింది పోయి కమిటీలు ద్వారా అర్హులను నిర్ణయించడం ఇబ్బందికరంగా ఉంది అన్నారు. అదేవిధంగా విలేకరులకు ఒంటరి మహిళలకు స్థలం ఉన్న ఒక కుటుంబంలోని ఇద్దరు ముగ్గురు కుటుంబాలు నివసిస్తున్న వారికి అర్హతలు లేవు ఒంటరి మహిళలకు ఇల్లు ఇస్తామని చెప్పి బూటకపు వాగ్దానాలు చేసి అధికారంలో కూర్చున్న కాంగ్రెస్ పార్టీకి ఇవన్నీ కనబడటం లేదా. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆలోచించి రేపు రానున్న ఎంపీటీసీలు జడ్పీటీసీలు గ్రామపంచాయతీ ఎన్నికలు ఈ ప్రభుత్వాన్ని తిరస్కరించాలని అయినా అధికారులు లేకుండా కమిటీలు వారే నిర్ణయించడం సరికాదని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పుడు కమిటీల ద్వారా అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ మండలంలోని పెంకు టిల్లు ఉండి అవి ఎప్పుడు కూలతాయో అనే భయభ్రాంతులతో బతుకుతున్న కొన్ని కుటుంబాలు,అలాంటి కుటుంబాలకు న్యాయం చేయవలసింది పోయి అన్ని సక్రమంగా ఉన్న వారికి ఇల్లు కేటాయించడం సరికాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకులు కోరుకుంటున్నారు.



## కొండగట్టు లో శ్రావణ సప్తాహ ఉత్సవాలు ప్రారంభం

మన సాక్షి గొంతుక/మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండలం ముత్యంపేట - కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా ఈనెల 25 నుండి 31 తేదీ వరకు శ్రావణ మాస సప్తహ ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. స్వామివారి విశేష పూజ కార్యక్రమలు జరుపబడును. స్వామివారి మండపంలో వాసుదేవ పుణ్యవచనం రక్షాబంధనం, స్వామివారి పంచామృత చందన పూజ, అమ్మవారి సహస్రనామం కుంకుమార్చన ఓడి బియ్యం, నాగేంద్రునికి ప్రత్యేక అభిషేకం, స్వామివారి రామ రక్షా స్తోత్రము, అష్టోత్తర కళాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. పవిత్రమైన శ్రావణమాసమును పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో ఏడు రోజులపాటు ఘనంగా సప్తాహ ఉత్సవములు నిర్వహించబడును.. ప్రతిరోజు ఆంజనేయ స్వామి వారికి ఫల పంచామృత అభిషేకం సహస్రనామార్చన పట్టు వస్త్రాలంకరణ అమ్మవారి సన్నిధిలో రుద్రాభిషేకం అమ్మవారి అభిషేకము కుంకుమార్చన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉదయం పూట అభిషేకము సహస్రనామార్చన..సాయంకాలం వివిధ రకముల వాహనములపైన స్వామి వారు సేవపై విహరిస్తారు...చివరి రోజు ఆంజనేయ స్వామి వారికి అష్టోత్తర కలిశాభిషేకము సహస్ర దీపాలంకరణ కార్యక్రమములు తో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈ.ఓ శ్రీకాంత రావు తెలిపారు.

# పేద ప్రజల ఆత్మ గౌరవమే..... ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## నూతన రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1184 మందికి పంపిణీ చేశారు.అలాగే ఆరు షాది ముబారక్ మరియు సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుంచి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేశామన్నారు. గత10 సంవత్సరాలలో ఏనాడు ఒక్క పేదోడికి ఇల్లు మంజూరు చేయలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను తప్ప, తాలు పేరుతో 40 కిలోల బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోలు కటింగ్ పెట్టి రైతులను ఇబ్బందుల పాలు చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంచడం జరిగింది.మహిళా సోదరిమనులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ఉచిత కరెంటు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు,అభివృద్ధి చేశామన్నారు.





టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు. అయినప్పటికీ ప్రజల ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకంలో కానీ అభివృద్ధిలో కానీ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, దారం ఆది రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, వెల్మ లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు కొలకాని మారుతి, కనకట్ల జలంధర్, సంత ప్రకాష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, మిట్టే శీను , నక్కా అనిల్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, కటకం వినయ్, కంచర్ల లక్ష్మణ చారి, నులుగొండ సురేష్, మరి లక్ష్మణ్, బండి రవి, బి.వి.రమణ, ఎండి ఇమామ్, దిండు ప్రవీణ్, మల్లయ్య, తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీ కోటి శ్రీకాంత్, శంషుద్దీన్, శ్రీకాంత్, ప్రశాంత్, బాబు, గడి అనిల్,సతీష్ రెడ్డి, సాయి,దూడం రామాంజనేయులు, కోలా రాజేశం,తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: లి కాసిపేట్, జులై 25. ఓపెన్ స్కూల్ ఇంటర్, టెన్త్ ను వయోజనులు సద్వినియోగం చేసుకోవాలని వయోజన విద్యా డీఆర్పీ బండ శాంకరి పేర్కొన్నారు. శుక్రవారం కాసిపేట మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ వీవోఏలకు ఓపెన్ స్కూల్ పై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రచారం చేసి చదువు మద్యలో ఆపేసిన వారిని గుర్తించి ఓపెన్ పదో తరగతి, ఇంటర్ లో చేరే విధంగా చూడాలని సూచించారు. స్వయం సహాయక మహిళా సభ్యులు చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ వారు అడ్మిషన్స్ పొందేలాగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, వీవోఏలు పాల్గొన్నారు.



## ఘనంగా నిర్వహించిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో

మన //సాక్షి//గొంతుక //గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం. శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు భక్తులతో కలిసి బోనాలు ఎత్తి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనాలి రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ%ౌ% తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మహిళల శక్తి, భక్తి, భద్రతకు ఇది ప్రతీక అని చెప్పారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యతను, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటుతాయన్నారు. పాలకుర్తి గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందని, ఈ సందర్భంగా భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని మనాలి ఠాకూర్ తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామ మహిళలతో, స్థానిక పెద్దలతో భేటీ కావడంతో పాటు, వారి అభివృద్ధి కోసం అవసరమైన అంశాలపై చర్చించారు. ప్రజల అభ్యున్నతే తమ కుటుంబానికి ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ అందరితో కలిసి ఉండడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, మహిళా మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంతన్ గౌరెల్లి పాఠశాల విజిట్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు సభావాట్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల తరగతి గదులు మొత్తం శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. గ్రామంలో పాఠశాల బిల్డింగ్ నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు అవుతుంది .కొత్త బిల్డింగు నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తరగతి గదులను చూసి పిల్లలు పాఠశాలలో ఎలా చదువుకోవాలని ఏ విధంగా పిల్లలను పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులు భయంతో ఆందోళన పడుతున్నారని అన్నారు. ఇప్పుడు వర్షాకాలం వానలు కురుస్తుందని పాఠశాల గదులు ఎప్పుడు కూలిపోతాయని విద్యార్థులు పాఠశాలలో భయంతో చదువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చాలామంది ఎస్సీ ఎస్టీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేద పిల్లలు ఉన్నారు. గత సంవత్సరం ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఈ సంవత్సరము విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ చాలామంది తల్లితండ్రులు తరగతి గదులను శిథిలావస్థలో ఉండడంవల్ల తమ పిల్లలను అప్పు చేసి ప్రైవేటు పాఠశాలకు పంపుతున్నారని అన్నారు. వంటగది శిథిలావస్థకు చేరిందని అన్నారు. ఈ సమస్యలపై గతంలో అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి ప్రయోజనం లేదని ఆందోళన చెందారు. కొత్తగా 5 తరగతి గదులను వంట గదులను తక్షణమే నిధులు మంజూరు చేసి పాఠశాల తరగతి గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బట్టు జంగయ్య ,కే కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు గోపాల్, డివైఎఫ్ఐ నాయకులు చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచంపల్లి బ్యాంక్ ప్రారంభోత్సవం

### -ఇబ్రహీంపట్నంలో 12వ బ్రాంచ్ ను ఏర్పాటు చేసిన బ్యాంక్ చైర్మన్ తడక రమేష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 12వ బ్రాంచ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఈ ప్రాంతంలో నేషనల్ బ్యాంక్ ల ధీటుగా పోచంపల్లి బ్యాంకు ను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం. రానున్న రోజుల్లో పోచంపల్లి బ్యాంక్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరుతూ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ కి, కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ పోచంపల్లి బ్యాంకు వ్యవస్థను మొదటి బ్రాంచ్ ను ఫౌండర్ చైర్మన్ కొంగరి భాస్కర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు ఏర్పాటైన బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ 11 బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని, నేడు 12వ బ్రాంచ్ ను ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్వరలో మరికొన్ని ప్రాంతాలలో పోచంపల్లి బ్యాంకులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ప్రజలకు సేవలను అందించడంలో పోచంపల్లి బ్యాంకు ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు వెంకట సుబ్రహ్మణ్యం, హరిశంకర్, రమేష్, వేణు, కావ్య, భార్గవి, ఎల్లస్వామి, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ యువసేన లోగో ఆవిష్కరణ







మన సాక్షి/వరంగల్/ప్రతినిధి (సంగి నాగేందర్):హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజేఫ్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,టీ9 న్యూస్ ఛానల్ సీఈఓ జిల్లా రమేష్ బాబు ముఖ్యఅతిథిగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన లోగోను ఆవిష్కరించడం జరిగింది. అంతకంటే ముందు అతిథులు జిల్లా రమేష్ బాబు,బస్కే నాగరాజు,వనం మహేందర్,జన్ను అనిల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. జిల్లా రమేష్ బాబు మాట్లాడుతూ…ఈ సమాజంలో అంబేద్కర్ ని కేవలం కొన్ని కులాలకు మాత్రమే ఆపాదించి మాట్లాడుతున్నారని ఆ భావన తప్పని అంబేద్కర్ దేశంలో ఉన్న అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి సమాన హక్కులు కల్పించాడని అంతేకాకుండా మహిళలకు కూడా అనేక హక్కులు కల్పించి ఒకానొక సమయంలో హిందూ కోడ్ బిల్లు అమలు పరచకపోయేసరికి తన న్యాయశాఖ పదవికి రాజీనామా చేసిన మహానుభావుడు అని అంతేకాకుండా ఒక వ్యక్తి 300 సంవత్సరాలు బతికితే సమాజానికి ఎలాంటి మంచి చేయగలుగుతాడో ఆ మంచిని కేవలం అంబేద్కర్ గారు 40 సంవత్సరాలలోనే చేసిన మహానుభావుడని నవభారత నిర్మాత అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి యొక్క పేరుతో ఏర్పరిచిన ఈ యువసేనను భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని అంతేకాకుండా సమాజంలో మంచి మంచి కార్యక్రమాలు చేయాలని కూడా నూతనంగా ఏర్పాటు అయిన యువసేనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు బస్కే కరుణాకర్ మరియు సిద్ధార్థ మరియు యువత పాల్గొని విజయవంతం చేశారు.

## చలో హైదరాబాద్ మహాధర్నా



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్): హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో జూలై 26న నిర్వహించనున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ 4వ తరగతి ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భారతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కు డాక్టర్.రవిశంకర్ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. జూలై 26 శనివారం రోజున జరిగే ఎన్ హెచ్ ఎం 4వ తరగతి సిబ్బంది ఉద్యోగులంతా ఉదయం 11 గంటలకు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ 4 వ తరగతి ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని జగిత్యాల జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ , రాధిక మరియు తదితరులు పాల్గొన్నారు

### జూలై 26 న ఎన్ హెచ్ ఎం నాలుగవ తరగతి
## ఉద్యోగులు మహాధర్నా



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్): హైదరాబాద్ కమీషనర్ కార్యాలయంలో జూలై 26న నిర్వహించనున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 26 శనివారం రోజున జరిగే ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి సిబ్బంది ఉద్యోగులంతా ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పని చేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.

### ఘనంగా హెచ్ ఆర్ డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్
## గురు పౌర్ణమి వేడుకలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:హెచ్ ఆర్ డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇబ్రహీంపట్నం, భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ ప్రాంత్ సంయుక్త ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను హెచ్.ఆర్.డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సులో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ సభ్యులు, భారతీయ శిక్షణ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ శివరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు… గురుశిష్య సంబంధాల గురించి వివరిస్తూ శిష్యుడి ఎదుగుదలతో అత్యధికంగా ఆనందపడేది గురువేనని, అలాగే వ్యాస మహర్షి జన్మదినాన్నే గురు పౌర్ణమిగా జరుపుకుంటామని తెలిపారు. విద్యా పద్ధతిలో గురుస్థానం ఎంత విలువైనదో విద్యార్థులకు చక్కటి ఉదాహరణలతో వివరించారు. అలాగే భారతీయ శిక్షణ మండలి 1969లో శ్రీరామనవమి రోజున స్థాపింపబడినదని భారతీయ విద్యా విధానం నలందా, తక్షశిలా వంటి విశ్వవిద్యాలయాల ప్రేరణతో మళ్లీ పునరుత్తేజం జరగాలని ఆకాంక్షించారు. నూతన విద్యా విధానం 2020 ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి అలాగే నైపుణ్యాలకు పదును పెట్టే విధంగా ఉందన్నారు. హెచ్ ఆర్ డి విద్యాసంస్థల డైరెక్టర్ అనురాధ రెడ్డి మాట్లాడుతూ… ప్రభుత్వ, ప్రైవేటు రంగాల విద్యాసంస్థలు సర్వతో అభివృద్ధికి, విద్యార్థులలో భారతీయ విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారతీయ శిక్షణ మండల్ ప్రాంత యువగతి విధి ప్రముక్ డా. సి.హెచ్. పూర్ణచందర్, హెచ్ ఆర్ డి స్కూల్ ప్రిన్సిపాల్ మాధురి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### –పిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



మన సాక్షి/వరంగల్ జిల్లా/ప్రతినిధి(సంగి నాగేందర్):సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ కోరారు. 14 వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని. రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలి. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరా వాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.